
PDF Compressor Pro

# అంజలి



కవిశేఖర
గురుజాడ రాఘవశర్మ

PDF Compressor Pro

ॐ

श्री श्री श्रीमत्परमहंस परिव्राजकाचार्यवर्य श्रीमच्छङ्कर भगवत्पाद
प्रतिष्ठित श्री काञ्ची कामकोटि पीठाधिप

## जगद्गुरु श्रीमच्चन्द्रशेखरेन्द्र सरस्वती यतीन्द्र पादानां

## दिव्यसन्निधौ समर्पिता

# पद्याञ्जलिः

श्रीराजद्वदनप्रसन्नमृदुलस्मेरा, जगन्मोहिनी
कारुण्यामृतवर्षिणी सकललोकक्षेमसंधायिनी
धीरोदात्तमनीषिधीकुहरसद्दीपाङ्कुरा, भूरिसं
सारोत्तारकचन्द्रशेखरमनस्सम्पूज्यकामाम्बिका ॥

कामाक्षी, जितकामचिन्मयगुणा, काम्यार्थसंधायिनी
कामेशार्धशरीरिणी, विमलराकाचन्द्रचूडामणिः
श्रीमाता, शिवसत्यसुन्दरकला श्रीराजराजेश्वरी
श्रीमच्छङ्कर चन्द्रशेखर तपःश्रीरूपिणी शाङ्करी ॥

PDF Compressor Pro

माता, मञ्जुलवाग्विलासकवितामाधुर्यचिन्मूर्तिवि
ख्यातामेयमहत्वसङ्कलितभूतान्तर्गत श्रीमहा
ज्योति मुक्तिपदप्रदा निखिलभक्तोद्धारिणी सन्तता
द्वैतानन्दरसप्रपूर्णगुरुहृत्पद्मस्थिता शोभते ॥

श्रीमन्मङ्गलरम्य काञ्चिनगरीश्रीरत्नपीठेश्वरी
कामाक्षी प्रददातु तच्चरणयुग्मध्यानयोगाञ्चित
स्वामिन्, श्रीशिवसुन्दरेश्वरगुरो, स्वच्छोरुतेजोदया
धामन्, श्रीकर चन्द्रशेखर यतीन्द्र स्वस्ति ते स्वस्ति ते ॥

कल्पपादप श्रीकाञ्चिकामकोटि
पीठिकाचन्द्र सद्विजविनुत चन्द्र
शेखरेन्द्रसरस्वती श्रीयतीन्द्र
स्वागतं ते महर्षे दयां कुरु मयि ॥

मछलीपत्तनम् }
–10–1967 }

भवदंतेवासी
गुरुजाड राघवशर्मा

బృందావన ప్రసూనము - ౮.

# అంజలి

కవిశేఖర

గురుజాడ రాఘవశర్మ.

బృందావన ప్రచురణములు

మచిలీపట్టణము.

PDF Compressor Pro

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ కృష్ణాయనమః

శ్రీ శ్రీ శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య
శ్రీ మచ్ఛంకర భగవత్పాద ప్రతిష్ఠిత శ్రీ కాంచీ కామకోటి పీఠాధిప
జగద్గురు శ్రీ మచ్చంద్ర శేఖరేంద్ర సరస్వతీ
పాదుల దివ్యసన్నిధి సమర్పిత

# పద్యాంజలి

శ్రీ రాజీవదళాయతాక్షి! మృదులస్మేరా! జగన్మోహినీ!
కారుణ్యామృతవర్షిణీ! సకలలోక క్షేమసంధాయినీ!
ధీరోదాత్త మనీషిధీకుహర సద్దీపాంకురా! భూరిసం
సారోత్తారక చంద్రశేఖర మనః సంపూజ్య కామాంబికా!

కామాక్షీ! జితకామ! చిన్మయగుణా! కామ్యార్థసంధాయినీ!
కామేశార్ధశరీరిణీ! విమల రాకాచంద్ర చూడామణీ!
శ్రీ మాతా! శివ నిత్యనూతనకళా! శ్రీ రాజరాజేశ్వరీ!
శ్రీ మచ్ఛంకర చంద్రశేఖర తపశ్శ్రీరూపిణీ! శాంకరీ!

ఘనతాపత్రయహారిణీ! దురితసంఘశ్రేణి సంహారిణీ!
జనతాభీష్టవరప్రదాయిని! మహోజాజ్వల్యతేజః స్వరూ
పిణి! సచ్చిద్ఘనరూపిణీ! మునిమనో వేదాంత సంచారిణీ!
జననీ! సద్గురు చంద్రశేఖర మనః సంకల్ప సద్రూపిణీ!

PDF Compressor Pro


తరుణాబ్జారుణ పాదపద్మయుగళా! ధర్మాభిసంవర్ధనీ!
కరుణారూపిణి! సృష్టికారిణి! జగత్కల్యాణ సంధాత్రి! శ్రీ
కర కాంచీపుర కామకోటి విలసత్కామాక్షిదేవీ! యతీ
శ్వర సంపూజిత! చంద్రశేఖర గురుస్వామి స్వరూపా! శివా!

మాతా! మంజుల వాగ్విలాస కవితా మాధుర్య చిన్మూర్తి! వి
ఖ్యాతాఽమేయ మహత్త్వ సంకలిత భూతాంతర్గత శ్రీ మహా
జ్యోతీ! ముక్తిపదప్రదా! నిఖిలభక్తోద్ధారిణీ! సంతతా
ద్వైతానందరసప్రపూర్ణ గురుహృత్పద్మస్థితా! శోభితా!

శ్రీ మన్మంగళ రమ్యకాంచి నగర శ్రీరత్న పీఠేశ్వరీ
కామాక్షీ పరదేవతాచరణయుగ్మ ధ్యాన యోగాంచిత
స్వామిన్! శ్రీ శివసుందరేశ్వర గురో! స్వచ్ఛోరుతేజో! దయా
ధామన్! శ్రీకర చంద్రశేఖరయతీంద్ర! స్వస్తి తే స్వస్తి తే.

కల్పపాదప శ్రీ కాంచి కామకోటి । పీఠికాచంద్ర సద్విజ వినుత చంద్ర
శేఖరేంద్ర సరస్వతీ శ్రీ యతీంద్ర । చరణ పద్మములకు నమస్కార శతము.

అవధారో! మహనీయ! సద్గురు యతీంద్రా! తీర్థపాదా! మహో
త్సవమై రంజిలెనేడు; పూర్వ భవలబ్ధ ప్రాభవానంత పు
ణ్య విశేషమ్మున, మీదు రాక కలిగెన్ ధన్యాత్ములై రందఱున్
భువి బృందావని యిద్ది స్వాగతమిడెన్ పొంగెన్ మహానందమై.

PDF Compressor Pro



తావక దర్శనార్థము సతమ్ము తపించి, భవమ్ముదాట సం
భావన సేయువారలఁ గృపా పరిపూర్ణ విలాసలోచన
శ్రీ విలసిల్లఁ బ్రోతురని చేరె భవత్పదసేవఁబొందె, బృం
దావనమెల్ల, జన్మ చరితార్థము చేసికొనంగ సద్గురూ!

కారణ జన్ముఁడై, సుకృత కల్పకమౌచు, తపః ఫలమ్ము నిం
డారఁగఁ బండువాడగుచు నాపదలన్ దురపిల్లు లోకమున్
భూరి కృపా కటాక్షముల బ్రోవనిటన్ దయజేసినట్టి, సు
శ్రీ రమణీయమూర్తిని, స్మరింతు, యతీంద్రుని, చంద్రశేఖరున్.

మీకనువిప్పులో జగము మేలగు శాంతి మయమ్మగున్; ప్రజా
నీకము ఘోర సంసరణ నీరధిమున్గి తపింపఁ గిల్బిషా
నీకము, వేహరించి, ధరణిన్ బరిరక్షణ సేయు మీ మహా
స్తోక కృపాకటాక్ష మనుచున్ దరిజేరె జగమ్ము సద్గురూ!

మీరమృత స్వరూపులరు, మీవర నామమె సార్థకమ్మునై
తారకమౌచు సంసరణ తాపము దీర్చు సుధామృతమ్మునై
సారెకు సంస్మరింతురు, ప్రసన్నత బ్రోతురటంచు, జీవనా
ధార మటంచు భక్తులిల, ధన్యులు శ్రీకర చంద్రశేఖరా!

అమితోత్సాహముతో బిగించి తనుమధ్యం బుత్తరీయాన, దే
హమదెల్లన్ బులకింప భక్తిపరతన్ సాష్టాంగదండప్రణా
మమునన్ వ్రాలుచు, 'పాహిమాం శరణ హేమాం పాహి' శ్రీ సద్గురూ
త్తమ! దేవా!, యని ప్రార్థనల్ సలుపు భక్తశ్రేణి ధన్యుల్ గదా!

PDF Compressor Pro



అడుగు దమ్ముల మోపినంత నరణ్య భూ
ములు రమ్య జనపదమ్ములుగ మాఱు
కరపద్మ కృత దివ్య గంగా జలాభిషే
కముగొన్నతావు క్షేత్రముగ మాఱు
కరుణా కటాక్ష వీక్షణ సోకినన్ శిలా
హృదయముల్ కరఁగి, యమృతము గుఱియు
వాక్సుధాధార పై వర్షించినంత, న
చేతనముల్ చిగిర్చి, కళవెలుంగు

మీ స్వరూపమ్ము సకలమ్ము మేరలేని
యమృతమయ దివ్య విమల బ్రహ్మస్వరూప
మరయ, దర్శన భాగ్యమ్ము దొరకె, పూర్ణ
పురుష! శ్రీకర చంద్రశేఖర యతీంద్ర!

ఆసేతు దివ్య హిమాచల మధ్యస్థ
భారతమున్ గన్న పాదచారి
పట్టణారణ్య పర్వత భాగముల జుట్టి
ప్రాంజలిగొను ప్రజారంజకుండు
సంగీత సాహిత్య సత్కళావిదుల, స
మ్మానమ్ముగొను కళాజ్ఞానమూర్తి
స్వరలయాన్వితమైన స్వస్తివాచకములఁ
దన్మయుఁడౌ మహాద్వైతమూర్తి

PDF Compressor Pro


తనకుఁ బ్రతిబంధకమ్మాయె, ధర్మపత్ని
దర్శనంబీయ స్వేచ్ఛనందఱికటంచు
సన్యసించిన, శ్రీరామచంద్రమూర్తి !
తఱలివచ్చితె ! చంద్రశేఖర యతీంద్ర !

ధర్మమ్ము తఱఁగిన ధారుణి నుద్ధరిం
        పుమటన్న వేల్పుల మొఱలు వింటె !
క్రమత వేదోద్ధరణముసల్ప నార్తిమై
        బ్రాహ్మణుల్ సేయు ప్రార్థనలు వింటె !
అన్నపానీయాదు లయ్యరో ! కఱవాయె
        పోషింపుఁడను ప్రజాఘోష వింటె !
రాజులేడిది ప్రజారాజ్యమ్ము । హితమిడి
        పాలింపుఁడను ప్రజావాంఛ వింటె !
నిత్య కలహా కల్లోల వార్నిధి యనంగ
సౌఖ్య మెఱుఁగని, శుష్క దుష్కాలమందు
పాదచారిగ వెడలితే । భారతమ్ము
నుద్ధరింపంగ, నూరూరు, యోగిచంద్ర !

నామ జపమె మేటి నీమమ్ము, శ్రీరామ
        నామమ్ము వ్రాయఁ బుణ్యము లభించు
శ్రీహర దేవాభిషేకమ్ము, సకల దు
        రితహరణమ్ము, సుశ్రీకరమ్ము

PDF Compressor Pro


దినము గీతామృత దివ్య పానమ్ము, తా
పత్రయహరము, శుభ ప్రదమ్ము
ఉపనిష ద్విజ్ఞాన యోగమ్ము, భవతార
కమ్ముఁ బ్రత్యక్ష మోక్ష ప్రదమ్ము
ప్రతినిమేషమ్ము, శ్రీ భగవంతు దివ్య
సంస్మరణ ముఖ్య, మిహపర సాధకమ్ము
తెలిసి సేవింపుఁడనుచు, సందేశ మొసఁగు
పురుషుఁ బ్రత్యక్ష దక్షిణామూర్తిఁ దలఁతు.

అక్షీణోజ్జ్వలశక్తి భారతమునం దాయా ప్రదేశాలు, పు
ణ్య క్షేత్రమ్ములుగాగ నాలయములన్ స్థాపించి, పాపౌఘమున్
బ్రక్షాళించిరి, యాదిశంకరులె, యవ్వానిన్ గనన్ సాగితే !
సాక్షాచ్ఛంకర పూజ్య పాదులయి, దీక్షన్ దేశదేశమ్ములన్,

శ్రమ పోఁద్రోచి, యఘంబడంపఁగల తీర్థం బిద్ది పుణ్య ప్రదే
శము; దేవాలయములన్ మహర్షులు, తపశ్శక్తిన్ బ్రతిష్ఠించి, పు
ణ్యముఁ జేకూర్చిన తావు లివ్వి; వ్రతముల్, యజ్ఞమ్ములున్ దానధ
ర్మములన్ జేసిన తావు లివ్వి; కన రారండంచుఁ జూపించితే !

చేయుచునుంద్రు, రామాయణభారత
భాగవత గ్రంథపఠన మొకట
పరవశులయి రామభజనల, నామ కీ
ర్తనలఁ జేసెడి భక్తజనము లొకట

PDF Compressor Pro



భక్తిమై దేవతోపాసనా జపములన్
గావించు దీక్షాజనమ్ము లొకట
మోదమ్మునన్ ఫలపుష్పాదికము శ్రీ
వారికందించు సద్భక్తు లొకట
తెప్ప వాల్పక శ్రీవారు ప్రీతినెఱపు
నర్చనాదికముల మగ్నులైన వార
లచటి నా బాల గోపాల, మరయ మీదు
సన్నిధానమె, ఆనందద స్థలము మాకు.

కలరిచ్చోటఁ గలారు మున్నిట కళాకారుల్ యతీంద్రుల్, మహో
జ్జ్వలశక్తి ప్రతిభా సమన్వితులు, శాస్త్రజ్ఞాన సంపన్న మూ
ర్తులు, మా బృందావన రమ్య పట్టణమునందున్, సర్వ సంపత్కళా
నిలయంబీ నగరమ్ము, దీనిఁ గనుగొంచే! యోగిరాట్చంద్రమా!

ఇంద్రకీలాద్రియందు వసించుభక్త। పారిజాతమ్ముగా ధాత్రి వాసిగొన్న
కనకదుర్గాంబ సత్కృపాకలన, విజయవాటిలో, మీకు వజ్రకిరీటమొసఁగి
భక్తులు తరించిరయ్య! కృపాప్రసన్న!

అకలంకోజ్జ్వల దివ్యతేజునకుఁ దివ్యానంద చిన్మూర్తికిన్
సకల ప్రాభవకీర్తి చంద్రునకు, కృష్ణామండలిన్ దివ్య వ
జ్రకిరీటం బిడినారు, మీదుఘన శీర్షంబందు, జాజ్జ్వల్య ది
వ్య కళాశోభితమూర్తియై వెలయఁగా భక్తుల్ మహోత్సాహులై.

PDF Compressor Pro


ధరఁ గాంచీపుర కామకోటి విలసత్ రత్నోరుపీఠిన్ జగ
ద్గురులై రంజిలు, రాజరాజితశిరః కోటీర పాదాబ్జుఁ యు
బ్బురమే వజ్రకిరీటధారివయి, సంపూర్ణ ప్రభాభాస మా
నరుచిన్ దోచుట; భక్తకోటి కృతపుణ్యమ్ముల్ ఫలించెన్ గదా !

కరుణా ప్రపూర్ణ శ్రీ కనకదుర్గాదేవి
వేంచేసినట్టి శ్రీ విజయవాడ
లలిత యోగానంద లక్ష్మీనృసింహ దే
వాలయ స్థలము, వేదాచలమ్ము
భరతనాట్య కళా చతురుఁడు సిద్ధేంద్ర స
ద్గురు పీఠ నిలయమ్ము కూచిపూడి
అభినయశాస్త్ర విద్యా ప్రవీణుండు, వర
దయ్య విద్యా నిలయమ్ము, మువ్వ

అపర దక్షిణకాశి యనఁగ, నాగేశ్వరు
లీలాస్థలము కదళీపురమ్ము
మొక్కుబడులనందు పుణ్య సుబ్రహ్మణ్య
మూర్తి దేవళము శ్రీ మోపిదేవి
భాసురమణి, మహితాసురమర్దనీ
దేవీ నిలయముధాత్రి, శివగంగ
విమల కృష్ణాబ్ధి సంగమ పవిత్ర స్థలము
హంసలదీవి, కృష్ణాలయమ్ము

PDF Compressor Pro



కలవు దేవతానిలయముల్ కలవు సత్క-
ళాస్థలములు, కృష్ణామండలమున, తొంటి
వైభవము తగ్గియున్న యవ్వానిగాంచి
శ్రీ గురూత్తమ! పునరుద్ధరింపరయ్య!

కటిపై మూపున యోగి చిహ్నమనఁగా। గాషాయ వస్త్రమ్ము, సం
దిట దండమ్మెలమిన్ గమండలమునున్ గీలించి హస్తమ్మునన్
నిటలంబందు విభూతి దీర్చి। తులసిన్ శీర్షమ్మునన్దాల్చి, ది
క్తటులన్ గాంతులు క్రమ్మ, సాగు, మిము సందర్శించుటల్ భాగ్యముల్.

భవదాలోకన, భాషణమ్ములు, పదప్రక్షాళనమ్ముల్, సదా
శివలింగార్చన తీర్థసేవనము, సంస్పృష్ట ప్రసాదమ్ము, పు
ణ్య విశేషమ్ము గలభ్యమౌనుగద! యానంద ప్రపూర్ణైక వై
భవ సంశోభిత! చంద్రశేఖరవిభూ! వాత్సల్య రూపప్రభూ!

సంతతానందలహరి విశ్రాంతిగొనుచు। బ్రహ్మలోకమ్మునుండి, కేవలము భార
తమ్ముఁ దరియింపజేయు దైవమ్మునాగ। నవతరించితె! సంయమీంద్రా!జగాన.

సంచారం బొనరించు దేవళము లీసాధుల్ యతీంద్రుల్, ప్రకా
శించున్ లోకము మీ ప్రవర్తనమునన్, సిద్ధింపఁగోర్కుల్, ప్రవ
ర్తించున్ మీదగుయద్గుణాఢ, గతి మీరే యంచు, లోకమ్ము జీ
వించున్, నేడిటు లేగుదెంచిన తపస్విన్గాంచి యుప్పొంగెదన్.

PDF Compressor Pro


శ్రీ మహనీయమూర్తి! స్వవశీకృతమానసవర్తి! సంయమి
స్వామి! ప్రశాంతమూర్తి! గురుపాదులు శ్రీకర చంద్రశేఖర
స్వామికి సాటియైన, చినస్వామి! జయేంద్ర సరస్వతీ గురు
స్వామి పదాంబుజద్వయికి భక్తినొనర్చెద నా నమస్కృతుల్.

జయము, జయమగు, మా గురుస్వామి చంద్ర
శేఖరేంద్ర సరస్వతీ శ్రీయతీంద్ర
పూజ్యపాదుల, కిలను సంపూర్ణ శాంతి
భద్రములు ప్రజలకెల్ల లభ్యమగుఁగాత.

భవదవ్యాజ కృపాకటాక్షములకున్ బాత్రుండ, మత్పూర్వ పు
ణ్య విశేషమ్మున, చంద్రశేఖర యతీంద్రా! నేడు భక్త్యంజలిన్
గవితన్ మీ చరణాబ్జ సన్నిధి నొసంగన్ గంటి, నేన్ వీర రా
ఘవుఁడన్ శ్రీగురుజాడ వంశజుఁడ, శ్రీ కౌండిన్య సద్గోత్రుఁడన్.

ఇట్లు,
భవదంతేవాసి,
గురుజాడ రాఘవశర్మ.


ఓం తత్సత్

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

విజయ ప్రెస్, విజయవాడ-2

PDF Compressor Pro

# అంజలి



కవిశేఖర

గురుజాడ రాఘవశర్మ